క్లుప్తంగా

రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజీనామా

నేలకొండపల్లి: మండల రైతు సమన్వ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్ సోమవారం పదవికి రాజీనామా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు కావటంతో తన పదవికి రాజీనామా చేస్తూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి రాజీనామా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... తనకు సహకరించిన సంబంధిత వివిధ శాఖల అధికారులకు, రైతులకు, పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కామేపల్లి: రైతులు మిరపలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని మిరప పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిరపలో దోమ, నల్లి ప్రభావం ఎక్కువగా ఉందని, దాని నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. క్రిమి సంహారక మందులను అతిగా పిచికారీ చేయొద్దన్నారు. జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఘనంగా ఇరుముడి

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామంలో అయ్యప్ప మాలధారులు ఇరుముడి ఘనంగా జరిగింది. స్థానిక శివాలయం, రామాలయంలో గురుస్వామి బుడిగ ఉపేందర్, బత్తుల శివ ఆధ్వర్యంలో సుమారు 30 మంది అయ్యప్ప మాలధారులు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు.

నేడు ప్రత్యేక పూజలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలోని శ్రీ వెంకటేశ్వర గోశాలలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి మంగళవారం పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయని గోశాల నిర్వాహకుడు, అర్చకుడు ఆరుట్ల శ్రీనివాసచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రేవంత్‌రెడ్డిని కలిసిన జంజిరాల



రేవంత్‌రెడ్డితో రాజేష్, నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని రైతు ఆత్మహత్యల నివారణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీఎస్ఐడీసీ మాజీ డైరెక్టర్ జంజిరాల రాజేష్ సోమవారం హైదరాబాద్‌లో పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

నేలకొండపల్లి: రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రానికి చెందిన ఎం.గోపి బైక్‌పై ఎస్సీ, బీసీ కాలనీకి వెళ్తుండుగా, కోదాడ నుంచి కూసుమంచి వైపు వెళ్తున్న వాహనం ఢీ కొట్టడంతో గోపికి తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

నగరంలో సినిమాలు

తిరుమల	యానిమల్
వినోద	యానిమల్
సాయిరాం	అధర్వ
ఆదిత్య	ఆదికేశవ
శ్రీనివాస	కాలింగ్ సమన్ర
సుందర్	బ్రీత్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	40		10
బెండకాయ	40	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	48	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	46	తోటకూర	3
దొండ	34		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	2
క్యాబేజీ	20		10
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	28		30
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	50	-ఖమ్మం వ్యవసాయం	

కలిసొచ్చిన అర్బన్ ఓటింగ్

తుమ్మలకు నగరంలో 46,600 మెజారిటీ

- మండలంలో 2,781 ఓట్లు ఆధిక్యం
- ఇంత మెజారిటీ ఇదే తొలిసారి



ఫలితం వెలువడ్డాక ఖమ్మం ఖిల్లాపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గం నుండి విజయం సాధించిన తుమ్మల నాగేశ్వరరావు ఘన విజయం సాధించారు. నియోజకవర్గ చరిత్రలో ఇక్కడ నుండి గెలుపొందిన ఎమ్మెల్యేలు 49 వేలకు పైగా ఓట్లు సాధించి గెలుపొందడం ఇదే తొలిసారి. ఖమ్మం నియోజకవర్గంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు ఒకే ఒక మండలంగా రఘునాథపాలెం ఉంది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీన పంచాయతీలు ఉన్నాయి. అల్లీపురం, కొత్తగూడెం, ధంసలాపురం, కొత్తూరు, బల్లెపల్లి, పాండురంగాపురం ప్రాంతాలు నగరంలో విలీనం అయ్యాయి. నియోజకవర్గంలో మొత్తం 3,22,996 మంది ఓటర్లు ఉండగా.. 355 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరంలో 301 పోలింగ్ కేంద్రాల పరిధిలో 2,83,174 మంది ఓటర్లు, రఘునాథపాలెం మండలంలో 54 పోలింగ్ కేంద్రాల పరిధిలో 39,822 మంది ఓటర్లు ఉన్నారు. ఈ మేరకు ఎన్నికల్లో 2,30,724 ఓట్లు పోలయ్యాయి. నియోజకవర్గంలో నోటాతో కలిపి 33 మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. ప్రధాన పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు, బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌కు అత్యధిక ఓట్లు వచ్చాయి.

నగరంలో మెజారిటీ..

కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు అర్బన్ ప్రాంతం అయిన ఖమ్మం నగరంలో భారీగా ఓట్లు వచ్చాయి. రఘునాథపాలెం మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌కు 15,956 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావుకు 18,737 ఓట్లు వచ్చాయి. మండలంలో తుమ్మలకు 2,781 ఓట్ల మెజారిటీ దక్కింది. ఇక ఖమ్మం నగరంలో 57 డివిజన్‌ల పరిధిలో విలీన పంచాయతీలు, ఖానాపురం హవేలి, వన్‌టౌన్, టూటౌన్, త్రీటౌన్ ప్రాంతాలు ఉన్నాయి. నియోజకవర్గంలో అత్యధిక ఓట్లు ఇక్కడే ఉన్నాయి. నగరంలో తుమ్మలకు 1,17,279 ఓట్లు రాగా.. పువ్వాడకు 70,679 ఓట్లు వచ్చాయి. నగంరలో తుమ్మలకు 46,600 భారీ మెజారిటీ లభించింది. దీంతో గతంలో ఖమ్మంలో ఏ అభ్యర్థికి రాని మెజారిటీ ఆయనకు దక్కింది.

వణికిస్తున్న మి చౌంగ్..



తిరుమలాయపాలెం: ఎదుళ్లచెరువులో తీతదశలో ఉన్న పత్తి

- తుపాన్ ప్రభావంతో రైతుల్లో ఆందోళన
- చేతికొచ్చిన వరి, పత్తి పంటలు
- ఇప్పటికే తెగుళ్లతో నష్టం

రఘునాథపాలెం/తిరుమలాయపాలెం: మి చౌంగ్ తుఫాన్ ప్రభావం తెలంగాణపై కూడా ఉంటుందని వాతావరణ శాఖ అధికారుల ప్రకటనలు, సోమవారం చిరు జల్లులు కురుస్తుండడంతో రైతులో ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి, వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కోతల సమయంలో తుపాన్ మబ్బుల ప్రభావంతో రైతులు వణికిపోతున్నారు. రెండు రోజులుగా వాతావరణం చల్లబడి జల్లులు పడుతుండటంతో కొత దశలో ఉన్న వరి, తీత దశల్లో ఉన్న పత్తి పంటను కాపాడుకోడానికి రైతులు భయంతో పరుగులు పెడుతున్నారు. ఇప్పటికే వరి ఒక వైపు తెగుళ్లతో కొంత మేర నష్టం జరగగా ఉన్న కొద్ది పాటి పంటను కోత కోయాలనుకుంటున్న తరుణంలో తుపాన్ భయ పెడుతుంది. పత్తి తీతలకు కూలీల కొరతలో పొలాల్లో తెల్లగా వికసించిన దూది తుపాన్ వానలు వస్తే పంట మొత్తం నేల రాలుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షంతో పాటు గాలి దుమారం చోటుచేసుకుంటే వరి, మిర్చి తోటలు పడిపోతాయి. నెల రోజుల క్రితం కురిసిన వర్షంతో కొన్ని ప్రాంతాల్లో వరి పంటలు నేలవాలాయి. తెలంగాణలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ అధికారుల ప్రకటనలు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

కామేపల్లి చిరుజల్లులు..

కామేపల్లి: మండలంలో సోమవారం చిరుజల్లులతో కూడిన వర్షం పడడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలో వరి కోతలు ప్రారంభించగా, పత్తి తీత పనులు చివరి దశలో ఉంది, మిరపలో తెగుళ్ల సోకే ప్రమాదం ఉందని ఆందోళనలో ఉన్నారు.



కామేపల్లి: వరి పడుగుపై కప్పిన పట్టాలు



రఘునాథపాలెం: కోతకు వచ్చిన వరి

ప్రజారంజక పాలన అందించాలి



అమరులకు నివాళులర్పిస్తున్న కృష్ణారావు

ఖమ్మం మామిళ్లగూడెం: కాంగ్రెస్ ప్రజా రంజక పాలన అందించాలని, మెనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేయాలని, లేని పక్షంలో బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ.కృష్ణారావు అన్నారు. సోమవారం ఖమ్మం పెవిలీయన్ గ్రౌండ్‌లోని తెలంగాణ స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ అమరవీరుల ఆత్మఘోషించే విధంగా కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిచారన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన తెలంగాణ ఉద్యమ కారులకు జిల్లా ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా కన్వీనర్ పద్మాచారి, నాయకులు విజయకుమార్, రాంబాబు నాయక్, శ్రీనివాస్, హనుమంతరావు, వీరన్న, శ్రీనివాస్‌నాయక్, వెంకటేశ్వరరావు, కామా ప్రభాకర్, నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, రాంబాబు, లక్ష్మణ్, గోపి, సాయి, సునిల్, బంటి పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న నాయకులు



కూసుమంచి: శివాలయంలో పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నేలకొండపల్లి: వేంకటేశ్వరస్వామి దేవాలయంలో..

నేలకొండపల్లి: పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయం కోసం ఎన్నికల సమయంలో నేలకొండపల్లి మండలంలోని బైరవునిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీనివాసరెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన తరువాత సోమవారం ఏపీలోని తిరుమలగిరి లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మొక్కలను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల మేకల పెంకందారుల సంఘం డైరెక్టర్ మల్లేబోయిన శ్రీనివాసరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ మండలాధ్యక్షుడు గోపి, ఉపేందర్, నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు, పెద్ద పాక ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందటంతో పాటు రాష్ట్రంలో అధికారంలోకి రావటంతో సోమవారం కూసుమంచిలోని శివాలయంలో కాంగ్రెస్ నాయకులు పూజలను నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు నాయకులు మంకెన వాసు, పోటు లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

పాలేరులో... పాలేరు ఎమ్మెల్యేగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందటంతో పాలేరులో ఆయన అభిమానులు కట్ట మైసమ్మకు 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించారు.

కొనసాగుతున్న బందోబస్తు

కామేపల్లి: అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ముగిసిన కూడా సమస్యాత్మక గ్రామమైన పండితాపురంపై పోలీసులు బందోబస్తు కొనసాగిస్తున్నారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకునే పరిస్థితులు ఉందనే ఆలోచనతో పోలీసులు గ్రామంలోనే తిష్ట వేశారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా బందోబస్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు అంటున్నారు. ఇది ఇలా ఉంటే సామాన్య ప్రజలు బయటకు రావాలంటే బయపడి ఇళ్లకే పరిమితం అవుతున్నారు.

అభివృద్ధికి పాటుపడే వారికే మద్దతు..

ఖమ్మం రాపర్తినగర్: ఖమ్మం ఎమ్మెల్యేగా గెలిచిన తుమ్మల నాగేశ్వరరావుకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఖమ్మం జిల్లా కమిటీ నాయకులు తరుపున అభినందనలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో ఎస్సీ ఉపకులాల అభివృద్ధికి పాటుపడితే వారికి సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దళితులలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ఏ రాజకీయపార్టీ టికెట్లు కేటాయించలేదని విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించే పార్టీలకే తమ మద్దతు ఉంటుందన్నారు. కర్నె రామారావు, అంతోని సురేష్, శ్రీనివాసరావు మాలదాసరి, పొట్టేటి మధుబాబు, రవి, దాకూరి గోపాల్, లక్ష్మీనారాయణ, వెంకన్న, పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

ఖమ్మంక్రైం: ఖమ్మంకు చెందిన ఓ వివాహిత అదృశ్యంపై సోమవారం పోలీసులు కేసు నమోదు చేశారు. నగరంలోని ఎన్ఎస్‌టీ రోడ్డుకు చెందిన ఓ వివాహిత గత నెల 29వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె నాయనమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇదే స్ఫూర్తితో పనిచేయాలి



మాట్లాడుతున్న శ్రీనివాస్

తిరుమలాయపాలెం: పార్టీకి కంచుకోటగా ఉన్న తిరుమలాయపాలెం మండలంలో మరోసారి రికార్డు స్థాయిలో కాంగ్రెస్ మెజార్టీ దక్కడం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో రానున్న పార్టీ కార్యకర్తలు పనిచేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోటీ చేసిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ విజయానికి కృషి చేసిన మండల ప్రజలకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జోగులపాడు సర్పంచ్ లింగన్న నాయకులు గోళ్ల లింగయ్య, కొండల్‌రావు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడమే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీఆర్ఎస్‌ను ఓడించాలనే లక్ష్యంగా బీసీ జేఏసీ పనిచేసిందని నాయకులు తెలిపారు. సోమవారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పోటీలో తాము లేకపోతే వారిపై అమ్ముడు పోయామనే తప్పుడు సంకేతాలు పోతాయని పోటీలో ఉన్నామన్నారు. తాము ఎవరినైనా ప్రశ్నిస్తామన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు పాల్వంచ రామారావు, బీవీరాఘవులు, వీరాజు, శ్రీనివాస్, అంజన్‌రాజు, సాయిరాం, దుర్గాప్రసాద్, పుల్లయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



సామగ్రి అందజేస్తున్న విద్యార్థులు

వితరణ..

ఖమ్మంఅర్బన్: నగరంలోని అన్నం ఫౌండేషన్ ఆశ్రమంలో అనాథలకు విద్యార్థులు సోమవారం బియ్యం, పండ్లు, బట్టలు అందించారు. కవిరాజ్‌నగర్‌లోని నారాయణ ఒలంపియాడ్ విద్యార్థులు థ్యాంక్స్ గివింగ్‌డే లో భాగంగా సామగ్రిని వసూలు చేసి అందజేసినట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, గంగా భవానీ, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు..



ఖమ్మంవన్‌టౌన్: కేక్‌కట్ చేస్తున్న నాయకులు



ఖమ్మంగాంధీచౌక్: కేక్ తినిపించుకుంటున్న వ్యాపార ప్రతినిధులు

ఖమ్మంవన్‌టౌన్: ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సోమవారం ఖమ్మం నగరంలో 58వ డివిజన్‌లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు శెట్టి రంగారావు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జ్ తోటకూరి శివయ్య, నాయకులు బోడ వీరన్న, గుండపనేని నాగేశ్వరరావు, వాలబోయిన వెంకటేశ్వర్లు, కొప్పుల చంద్రశేఖర్, నల్లమల వేణు, భట్టు గోపి, బేబీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

36వ డివిజన్‌లో...

36వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ ఎర్రం బాల గంగాధర తిలక్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా పేల్చి కేక్ కట్‌చేసి ఘనంగా సంబురాలు నిర్వహించారు. ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. ఈ ర్యాలీలో కలకుంట్ల గోపాల్, తల్లాడ రమేష్, గెల్లా క్రిష్ణవేణి, మదన్, శ్రీను, లక్ష్మీనారాయణ, నాగరాజు, ఉదయ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం 'చాంబర్'లో..

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో సోమవారం పలువురు వ్యాపార ప్రతినిధుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఖమ్మం, పాలేరు శాసన సభ స్థానాల్లో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు విజయం సాధించిన సందర్భంగా వ్యాపారులు కేక్‌లు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారులు తల్లాడ రమేష్, దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, ముత్యం ఉప్పల్‌రావు, రామా శ్రీనివాస్, కల్వకుంట్ల గోపాల్‌రావు, శ్రీధర్ బాబు(పండు), తూములూరి లక్ష్మీనరసింహారావు, పెనుగొండ శ్రీనివాస రావు, కొదుమూరి మధుసూదన్ రావు, కైలాసపు వేణు గోపాల్‌రావు, సిరికొండ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదాలు..

- రోడ్లకు ఆనుకుని వ్యవసాయ బావులు
- తవ్వి వదిలేసిన క్వారీ లోయలు



పోచారం-జీరోలు రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న వ్యవసాయ బావి

కూసుమంచి: మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లకు ఆనుకుని వ్యవసాయ బావులు, క్వారీ తవ్విన లోయలు ఉండటంతో ఈ రోడ్లమీద ప్రయాణం చేస్తున్న వాహనదారులు, ప్రయాణికులు హడలిపోతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతాయోనని ఆందోళన చెందుతున్నారు. కూసుమంచి నుంచి పోచారం వెళ్లే దారిలో కిష్టాపురం వద్ద రోడ్డుకు ఆనుకుని పెద్ద వ్యవసాయ బావి ఉంది. ఇది కంపచెట్లతో మూసుకపోయి కనపడకుండా ఉండటంతో ప్రమాదం పొంచి ఉంది. చేగొమ్మ-ముత్యాలగూడెం, ముత్యాలగూడెం-పోచారం, కూసుమంచి-నర్సింహులగూడెం, తదితర గ్రామాలకు వెళ్లే దారుల్లో రోడ్లకు ఆనుకుని వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి.

తవ్వారు.. వదిలేశారు

పోచారం రహదారిలో గతంలో తవ్వి వదిలేసిన గ్రానైట్ క్వారీల లోయలు కూడా ప్రమాదభరితంగా మారాయి. సంబంధిత అధికారులు మాత్రం వీటి వద్ద రక్షణ ఏర్పాటు చేయలేకపోతున్నారు. ముఖ్యంగా బడి బస్సులు, ఆటోలు ఈ రహదారుల్లో తిరగటం నిత్యకృత్యం. ఇక రాత్రిళ్ల ఈ రహదారుల్లో ప్రయాణం చేసేవారు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లాల్సిందే. బావులు, లోయలు కనిపించకుండా పిచ్చి మొక్కలు పెరగటంతో గుర్తించలేక పోతున్నారు. దీంతో మరింత ప్రమాదం పొంచిఉంది. ఇకనైనా అధికారులు ప్రమాదకర ప్రాంతాల్లో ప్రమాదాలు చోటుచేసుకోక ముందే అప్రమత్తమై రక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



కిష్టాపురం వద్ద రోడ్డుకు ఆనుకుని ఉన్న బావి



పోచారం గ్రామ సమీపంలో..

రక్షణ చర్యలు చేపట్టాలి..

కూసుమంచి-పోచారం రహదారిలో దారికి ఆనుకుని వ్యవసాయ బావులు, క్వారీ గుంతలు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రమాదకరంగా మారింది. బావుల వద్ద రక్షణ గోడలు కట్టించాలి. ప్రమాదాలు జరుగకుండా చూడాలి.

– రమేష్, ఆటో డ్రైవర్

అధికారులు స్పందించాలి..

మా గ్రామం వద్ద రోడ్డుకు ఆనుకుని బావి ఉంది. బావి కనబడకుంగా చెట్లు పెరిగిపోయాయి. దగ్గరకు వచ్చే వరకు బావి కన్పించదు. ఇక్కడ బావి వద్ద హెచ్చరిక బోర్డు పెట్టి వదిలేశారు. శాశ్వత పరిష్కారం చూపాలి.

– పందిరి సత్యనారాయణ రెడ్డి, కిష్టాపురం

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957